## ▼ఈవారం కథ



**పాత బ్రిడ్జిమీంచి ట్రెయినేదో కూత వేసుకుంటూ పోతోంది. కోటిలింగాలరేవు పుష్కరాల కోసం ముస్తాబు చేసుకుం-టోంది. తొమ్మిది గంటలకే ఎండ నెత్తి మాడుస్తోంది.**

# సువాసినీ పూజ

— కె.వరలక్ష్మి

పొద్దున్ననగా నీళ్లల్లో దిగిన పిల్లలు ఇంకా ఈతలు కొడుతూనే వున్నారు. ఒకళ్లో ఇద్దరో ఇంక చాలనుకుని ఒడ్డుకొచ్చినా, అప్పడప్పడే వేడెక్కుతున్న ఇసకలో నాలుగడుగులు నడిచి, మెట్ల అంచుల వరకూ వచ్చాక మనసు మార్చుకుని వెనక్కి పరుగెట్టి, మళ్లీ నీళ్లల్లో దుముకుతున్నారు. గోదావరి తల్లి ఒడిలో ఎంత ఆడుకున్నా తనివి తీరడం లేదు వాళ్లకి.

రావి చెట్టుమీది కాకులు వుందుండి అరుస్తున్నై. ఒడ్డున ఎవరిదో పిండప్రదాన కార్యక్రమం జరుగుతోంది. ఎప్పడు పిలుస్తారా అని ఎదురుచూస్తున్నట్టు వాటి అరుపుల్లో ఆత్రుత ధ్వనిస్తోంది.

ఇంకా ఎవరైనా వస్తారేమోనని ఆశతో కొంతా, ఇరుకు గర్భగుడిలో ఉక్కపోత భరించలేక కొంతా మాటిమాటికీ మండపంలోకొచ్చి తడి తుండుగుడ్డతో చంకల్లోనూ, వీపుమీదా తుడుచుకుని మళ్లీ లోపలికి పోతున్నాడు పూజారి కుర్రాడు. ఉదయం గుడి తలుపు తెరవడానికి గోదాట్లో మునిగే ముందు సగం కాల్చుకుని దాచుకున్న చార్మినార్ సిగరెట్టు పీక చెట్టు తొర్రలోంచి తొంగి చూస్తూ, వాడి పళ్లని జివ్వుమనిపిస్తోంది. ఆ విషయం మరచిపోడానికన్నట్టు ఇటు తిరిగి, చెంబు పక్కన పెట్టుకుని మెట్లమీద ఒంటరిగా కూర్చున్న పొట్టి జోగయ్య పంతుల్ని పలకరించేదు. "ఏం మావా! ఏవిటి సంగతి? ఈ వేళ గిరాకీలేం తగల్లేదా?" జోగయ్య వీడి పలకరింతకి ఓసారి పల్లికిలించి, లేచి నిలబడి బద్ధకంగా ఒళ్లు విరుచుకున్నాడు. చెంబుతీసి పదిలంగా చంకలో పెట్టుకుని కాళ్లీడ్చుకుంటూ నడిచొచ్చి గుడి మండపంలోని స్తంభానికానుకుని మళ్లీ చతికిలబడ్డాడు.

"ఈ రేవు మొత్తం నారాయణ గుత్తకుచే సుకున్నాడు కదా, ఆయనుండగా మనకేం వస్తాయిలే గిరాకీలు!" బద్ధకంగా ఆవులిస్తూ నోటి ముందు నాలుగైదు చిటికెలేసుకున్నాడు.

"ఇందాకణ్నుంచి చూస్తున్నాన్నీవాలకం, ఏవిటొక్క లెక్కన ఆవులిస్తున్నావ్? రాత్రి సెకండ్ షో సినిమాగ్గాని వెళ్లావా?" అడిగేడు పూజారి కుర్రాడు, కుతూహలంగా జోగయ్య ముఖంలోకి చూస్తూ. ముందే చేత్తో పట్టుకున్న నాలుగరటి పళ్లూ జోగయ్య చేతిలో పెట్టేడు.

జోగయ్య అప్పటికప్పడే అరటిపండు ఒల్చుకుని తినడానికుద్యమిస్తూ "అవున్రా కుర్రాడా" అని ఊరుకున్నాడు.

"మరి చెప్పలేదేం, ఏం సినిమా అదీ, ఎలా వుందీ? మరేం లేదు, బావుంటే నేనూ వెళ్దామని.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

